www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

ప్రజాశక్తి - కడప

జిల్లాలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఎస్. మునిశంకరయ్య తెలిపారు. గురువారం స్థానిక విద్యుత్ భవన్ నుంచి డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, విద్యుత్ లైన్లు, కరెంటు స్తంభాలు, డిటిఆర్ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వీటన్నిటిని తక్షణం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి సుబ్రహ్మణ్యం, జి. వెంకట సుబ్బారావు, జూనియర్ ఇంజనీర్ జీ. లావణ్య పాల్గొన్నారు.

సప్లయ్ ఛానళ్లేవీ?

మైలవరం, ఎల్ఎస్పి పనుల్లో అయోమయం
అన్నమయ్య రిజర్వాయర్ నిర్వాసితులు గాలికి
సాగునీటి ప్రాజెక్టుల పురోగతి ప్రశ్నార్థకం
జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 టెండర్లు ఎప్పుడో?
నేడు జిల్లాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాక

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సప్లయ్‌ఛానళ్ల సమస్య వెంటాడుతోంది. రూ.400 కోట్లు కేటాయిస్తే ఎనిమిది లక్షల ఎకరాల్లో సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ పాలకులకు పట్టని వైనం ఆందోళన కలిగిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో 'తాము అధికారంలోకి వస్తే సర్వరాయసాగర్ దగ్గర నుంచి మిగిలిన ప్రాజెక్టుల పనులు పరుగులు తీస్తాయని, మూడేళ్ల వ్యవధిలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడమే గాకుండా ఉత్పత్తిని సైతం చేపడతామని' ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీ అమలుకు ఆమడదూరంలో నిలిచింది. గండికోట నిర్వాసితులకు పరిహారం చెల్లించి పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తామని హామీనిచ్చి విస్మరించారు. వరద విలయం ధాటికి అన్నమయ్య రిజర్వాయర్ పరిసర ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడిన నిర్వాసితుల పరిరక్షణకు ఇచ్చిన హామీ పునాధులను దాటలేదు. జిల్లాలో రూ.12 వేల కోట్లతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో రెండ్రో జులపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లా పర్యటన నేపథ్యంపై కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. జిల్లా ప్రగతికి చుక్కానిగా మారిన ఉక్కు పరిశ్రమ రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ, ఆర్కిటెర్ యూనివర్శిటీ, కాలేటివాగు, కుందూ-పెన్నా, చిత్రావతి-పార్నపల్లి ఎత్తి పోతలు, రాజోలి, జొలదరాశి ప్రాజెక్టుల పురోగతి ఆశించిన రీతి సాగడం లేదు. చిత్రావతి రిజర్వాయర్ మరమ్మతులు, బోటు షికారు చేయనున్న నేపథ్యం మైలవరం, ఎల్ఎస్పి పనులు నిలిపివేతకు ఏం సమాధానం చెఉతార వేచి చూడాల్సి ఉంది. గండికోట నిర్వాసితులకు పరిహారం చెల్లించి పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేస్తామని హామీనిచ్చారు. గండికోట నిర్వాసితులకు రూ.మూడు లక్షల అదనపు పరిహారాన్ని చెల్లింపులు చేయడంలో మీన మేసాలు లెక్కించడం విస్మయాన్ని కలిగిస్తోంది. 2019 ఫిబ్రవరిలో జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనుల్ని రద్దు చేసి రివర్స్ టెండరింగ్ పేరుతో 25 శాతంలోపు పనులు జరిగిన కాంట్రాక్టులను రద్దు చేసిన సంగతి తెలిసిందే. మూడేళ్లు గడిచినప్పటికీ పెండింగ్ పనుల్ని చేపట్టిన దాఖలాలు లేవు. రూ.564 కోట్లతో చేపట్టిన కుందూ-పెన్నా ఎత్తిపోతల పథకం, రూ.1357 కోట్లతో 2.95 టిఎంసిల సామర్థ్యం కలిగిన రాజోలి జలాశయం పనులు, రూ.312 కోట్లతో జొలదరాశి రిజర్వాయర్ పనుల్ల ఆశించిన పురోగతి కనిపించడం లేదు. జిఎన్ఎస్ఎస్ కెనాల్ నుంచి రాయచోటికి కృష్ణాజలాలను తరలించాలనే ఉద్దేశంతో రూ.1272 కోట్లతో కాలేటివాగు ఎత్తిపోతల పథకం నత్తనడకన సాగుతోంది. రూ.347 కోట్లతో వైఎస్ఆర్ బోధనాస్పత్రి, రూ.107 కోట్లతో రిమ్స్‌లో కేన్సర్ ఆస్పత్రి, మానసిక వికలాంగుల బ్లాక్ పనులు పూర్తి చేసిన దాఖలాల్లేవ్. జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లి దగ్గర రాయలసీమ హైగ్రేడ్ స్టీల్ పేరుతో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. మూడేళ్ల గడువు ముగుస్తున్న ప్పటికీ సంక్షేమం మినహా అభివృద్ధి ఆనవాళ్లే కనిపించడం లేదు. గండికోట జికెఎల్ఐ ద్వారా రూ.1200 కోట్లతో చేపట్టిన డ్రిప్ ఇరిగేషన్ ఎప్పటికి సాకార మవుతుందో తెలియడం లేదు. ఉమ్మడి కడప జిల్లాలోని 15 సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో సప్లయ్‌ఛానళ్లు, డిస్ట్రిబ్యూటర్లు లేకపోవడంతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. రూ.400 కోట్లు కేటాయిస్తే సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరందించే అవకాశాలు పట్టని నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. వీటితోపాటు రాష్ట్రంలో నిర్మాణ దశల్లో ఉన్న మూడు మెడికల్ కళాశాలల్లో పులివెందుల ఒకటి. ఇది ఎప్పటికి సాకారమవుతుందో తెలియడం లేదు. రూ.12 వేల కోట్లతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితాలు కనిపించకపోవడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి పర్యటన సందర్భంగా పులివెందు ల అభివృద్ధి పనుల తీరును పర్యవేక్షించడంలోని శ్రద్ధ, జిల్లా పురోగతి పట్ల చూ పించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది.

'పెద్దదర్గా' ఉత్సవాలను విజయవంతం చేయాలి

- కలెక్టర్ విజయ్ రామరాజు

ప్రజాశక్తి-కడప అర్బన్

మత సామరస్యానికి ప్రతీకగా విరాజిల్లుతున్న కడప అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా) ఉరుసు మహోత్సవాలను సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని దర్గా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులను కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాల్ లో అమీన్ పీర్ దర్గా ఊరుసు ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులు, దర్గా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలను గతంలో కంటే ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. కలిసికట్టుగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. దేశ విదేశాల నుంచి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస, మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఉత్సవాలు పూర్తయినంత వరకు ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టాలని నగర పాలక కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్‌ను ఆదేశించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన గట్టి బందోబస్తుతో పాటు నిర్దేశించిన ప్రధాన ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. ప్రత్యేక వైద్య శిబిరాలతో పాటు అత్యవసర సర్వీసులైన 108, 104 అంబులెన్స్, వైద్య సిబ్బంది, అత్యవసర మందులు, విద్యుత్ శాఖ, అగ్ని మాపక సిబ్బంది సంబందిత పరికరాలను 24/7 అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎలాంటి కొరత లేకుండా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జెసి సాయి కాంత్ వర్మ, శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్ , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రాజు హాజరయ్యారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

భోజనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ దేవరాజు

వంద శాతం ఫలితాల సాధనే లక్ష్యం : డిఇఒ

ప్రజాశక్తి-అట్లూరు

వందశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా కృషి చేయాలని డిఇఒ జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మమేకమై బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆ దిశగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకుబోధన, మార్కులే కొలమానముగాక వారితో స్నేహపూర్వకంగా మెల గాలన్నారు. మధ్యాహ్నభోజనం ఎలాం ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరింత నాణ్యతగా భోజనం తయారు చేయాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై ఉపాధ్యాయులు అంకితభావముతో పనిచేయాలని, ఈ రోజు నుంచి జిల్లా వ్యాపితంగా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ తప్పక నిర్వహించాలన్నారు. రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ఎంఇఒ విలియంరాజు, ప్రధానోపాధ్యాయిని పోలుభాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కడప అర్బన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.చంద్రారెడ్డి, ఎ.రామమోహన్ డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2009 సంవత్సరంలో పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టాన్ని, ప్రభుత్వం రద్దు చేసే కుట్ర చేస్తోందని, వెంటనే ఆ ఆలోచన విరమించు కోవాలని డిమాండ్ చేశారు. మెమో నంబర్1 214 తీసుకువచ్చి నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేసిందని విమర్శించారు. వివిధ సంక్షేమ పథకాలకు సంక్షేమ బోర్డు నిధులను రూ.1280 కోట్లు వాడుకుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న క్లైములకు డబ్బులు చెల్లించాలన్నారు. ఇసుక కొరత కారణంగా సామాన్య ప్రజలు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇసుక ను గతంలో మాదిరి ఫ్రీ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఆందోళన చేపటడతామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జాఫర్, వెంకటరామయ్య, వెంకటసుబ్బయ్య, పెద్దన్న, ఓబులేసు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

అంతర్రాష్ట గజదొంగ అరెస్టు

9 తులాల బంగారు నగలు, మూడు మోటార్ సైకిళ్లు, కారు స్వాధీనం

ప్రజాశక్తి- కడప అర్బన్

తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లో మొత్తం 25 కేసుల్లో ముద్దాయిగా ఉన్న ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన అంతర్రాష్ట గజదొంగ అరెస్టు చేసినట్లు ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డి16 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడని పేర్కొన్నారు. నిందితుడు చిన్న తనం నుంచే వరుస దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఛత్తీస్ గఢ్ నుంచి గుత్తికి వచ్చి హోటల్, దాబాల్లో ఉంటూ దొంగతనాలకు పాల్పడే వారని చెప్పారు. మొదట బైకును దొంగిలించి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అతనిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని తెలిపారు. తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీస్ శాఖ ఉచితంగా అందించే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. కరడు గట్టిన అంతర్ రాష్ట్ర గజ దొంగ నాగిరెడ్డిని అరెస్ట్ చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ఫ్యాక్షన్ జోన్ డిఎస్‌పి చెంచుబాబు, కొండాపురం సిఐ సుదర్శన్ ప్రసాద్, కడప తాలూకా ఎస్ఐ తాహర్ హుస్సేన్, కలమల్ల ఎస్ఐ శివప్రసాద్, కొండాపురం ఎస్ఐ ఎం.సత్యనారాయణ, సిసిఎస్. హెడ్ కానిస్టేబుల్ ఎస్.రవి, రాహుల్, హోంగార్డు శివారెడ్డిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. నగదు రివార్డులు అందచేశారు.

వ.కా.స. రాష్ట్ర మహాసభలకు తరలిరండి

కలసపాడు : వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలకు తరలిరావాలని మండల నాయకులు గుర్రయ్య పిలు పునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8,9,10వ తేదీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో మహాసభలు నిర్వహిస్తారన్నారు. ఈ బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందాకర్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు. ఎ. విజయ రాఘవన్. బి వెంకట హాజరవుతారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రాజశేఖర్, అధ్యక్షులు సుదర్శన్ వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బద్వేల్ నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎన్ వీరయ్య పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం లో డిసెంబర్ 8న నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రయ్య పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహజభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె. నరసయ్య పేర్కొన్నారు. గురువారం పోస్టర్లను విడుదల చేశారు.

'ఉర్దూ'ను పటిష్టం చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఉర్దూకు రాష్ట్ర రెండో అధికార భాష హోదా కల్పించి మహోన్నత నిర్ణయం తీసుకున్నారని, క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలుకు ఆదేశించాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ కోరారు. గురువారం సంఘ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆంగ్లం, తెలుగు మాధ్యమాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఉర్దూ భాషా ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా, రూట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షాహిదుల్లా, సత్తార్ ఫైజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ హకీమ్, సయ్యద్ సిరాజుద్దిన్ పాల్గొన్నారు.

జీవితాంతం కాంగ్రెస్‌తోనే ఉంటా

ప్రజాశక్తి - కడప

నజీర్ అహ్మద్‌కు స్వీటు తినిపిస్తున్న శ్రీనివాసులు

జీవితాంతం కాంగ్రెస్‌తోనే ఉండి పూర్వ వైభవం తీసు కొచ్చేందుకు కృషి చేస్తానని డిసిసి మాజీ అధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన పుట్టిన రోజును నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పుడిప్పుడే దేశంలో ప్రజలు బిజెపిని, మోడీ నాయకత్వాన్ని ఈస డించు కుంటున్నారన్నారు. రాష్ట్రంలోను బిజెపితో కలిసే పార్టీలను సైతం రానున్న 2024లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ నీలి శ్రీనివాసులు, నాయకులు జోడు నాగరాజు, విజయభాస్కర్, అరీఫ్, చీకటి చార్లెస్, ఆసీఫ్, గౌస్ మోహిద్దీన్, ఆలీ ఖాన్, బిసి శీను, మహిళానేతలు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని నజీర్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలిపారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

కడప : అలంకాన్‌పల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కడప జిల్లా అలంకానిపల్లి ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్న పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తుండడంతో కాంగ్రెస్ నేతలు గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి కూల్చివేతలపై అధికారులతో మాట్లాడారు. ముందుగా బాధితులు కాంగ్రెస్ నేతలతో తమ గోడు వెల్లబోసుకున్నారు. తమకందరికీ పట్టాలు ఇప్పించాలని వారు వేడుకున్నారు. . కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటరమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, నేతలు మామిళ్ళ బాబు, హజరత్ అయ్యా ,గంగాధర్, సురేష్ బాబు, శ్రీనివాసులు, సూర్యుడు, వేణుగోపాల్, అరుణ, లోకేశ్వరి, సంతోషి పాల్గొన్నారు.

సురేష్‌బాబుకు సన్మానం

కడప : నాలుగో సారి కడప జిల్లా వైసిపి అధ్యక్షులుగా నియమితులైన కె. సురేష్ బాబును గురువారం కడప నగరంలోని అపూర్వ కళ్యాణమండపంలో నాయకులు ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సరస్వతమ్మ, బండి బాబు , బలిజ సహోదరులు, హ్యాండీక్రాఫ్ట్ స్టేట్ చైర్మన్ విజయలక్ష్మి, చంద్రమౌళి, సుబ్బరాయుడు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ చైర్మన్ యానదయ్య, సుధాకర్, లక్ష్మయ్య, విశ్వనాథ్ రెడ్డి, ఎస్‌సి సెల్ నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

చెన్నూరు : కడప- కర్నూలు హైవేలో ఉన్న బీరం శ్రీధర్‌రెడ్డి విద్యాసంస్థల ఆవరణలో ఎస్‌సిజిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం అండర్ -14, అండర్ -17 ఖోఖో పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ డిఇఒ సి. రాజగోపాల్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి జిలాని, ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. శివశంకర్‌రెడ్డి విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలూ ముఖ్యమన్నారు. వివిధ రకాల పోటీల్లో పాల్గొని వారిలోని నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, . డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు, రక్తదానం చేస్తున్న యువకుడు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా ప్రజల సౌకర్యార్థం దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 12వ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ పేర్కొన్నారు. గురువారం పాత కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 12 ఏళ్లుగా రక్తదాన శిబిరాన్ని డిసెంబర్ ఒకటో తేదీ నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. అనేకమంది స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. దాదాపు 105 మంది రక్తదానం చేశారని చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్‌పి షేక్షావలి, డిఎఫ్ఒ బాదుషా, నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, సుభాన్ బాషా, అమీర్ బాబు, నబి రసూల్, దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లీ, ప్రధాన కార్యదర్శి పి.ఎం. బాషా, కోశాధికారి రూపనగుడి హుస్సేన్, రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ నజీర్, గౌరవ సలహాదారులు ఓబులేసు, బాబయ్య, నాయకులు సయ్యద్ జిలాన్, దస్తగిరి, కొండా సుబ్బారెడ్డి, సుబ్బయ్య, కలాం, మంజు అహ్మద్, చాను, సుబాన్ పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణ ముఖ్యం

కడప అర్బన్ : కంటి చూపు పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని యోగివేమన విశ్వవిద్యాలయం వి సి ఆచార్య మునగల సూర్యకళావతి అన్నారు. గురువారం యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో రిమ్స్ కడప నేత్ర వైద్యుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విసి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అప్పుడప్పుడూ నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య టి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రానున్న కాలంలో ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహి స్తామన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కంటి పరీక్షలు చేసు కున్నారు. అనంతరం రిమ్స్ కంటి వైద్యులు డాక్టర్ రూపాదేవి, కల్పన, సాయికిరణ్, రాకేష్, ఫయామ్‌ను ప్రత్యేకంగా సన్మానించారు.

అరెస్టు అమానుషం

కడప అర్బన్ : భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఉపాధ్యాయులు వివిధ ఖాతాలలో దాచుకున్న సొమ్మును చెల్లించాలని విజయవాడలో నిరసనకు సిద్ధమైన ఎమ్మెల్సీలు కె. ఎస్. లక్ష్మణరావు, ఐ. వి. రావు, యుటిఎఫ్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ ఆరోగ్య, పిల్లల విద్య, వివాహాలు మొదలైన అవసరాల దృష్ట్యా వారి ఖాతాలలో దాచుకున్న సొమ్మును వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

యూనివర్సిటీ విద్యార్థులకు అవార్డులు

కడప అర్బన్ : ది ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర నిర్వహించిన వర్క్ షాప్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ అవార్డులు అందుకున్నారు.యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి అభినందించారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

వల్లూరు : అండర్ -19 క్రీడా పోటీల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మూర్తి సురేష్ బాబు తెలిపారు. గురువారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సైక్లింగ్ విభాగంలో వాసంతి, గాయత్రి ,మౌనిక, శ్రీవాణి, శివ లతా, గాయత్రి పురుషుల విభాగంలో చెనరాయుడు, చెన్నకేశవ, నరేంద్ర విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి అండర్ 14 బాక్సింగ్ విభాగానికి జియవు రెగమాన్, రాష్ట్ర స్థాయి వాలీబాల్ కు సుమంత్, టెన్నిస్ విభాగానికి రయాన్ అహ్మద్, ఫుట్బాల్ విభాగంలో బి.లక్ష్మీదేవి, కె.లక్ష్మీదేవి , శివలత ,లావణ్య విద్యార్థులు ఎంపికైనట్లు పిఇటి బి.సుశీలమ్మ తెలిపారు.

కౌన్సెలింగ్ వాయిదా వేయండి

కడప అర్బన్ : ఈనెల 5న నిర్వహించబోయే ఎఎన్ఎం కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు కోరారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడితే ఎఎన్ఎంలను సచివాలయాలకు రీడెప్లాయ్‌మెంట్ ద్వారా వాయిదా వేయాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఎఎన్ఎంలకు, కాంట్రాక్ట్‌లో పనిచేసిన సర్వీస్ కలపాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, బాలపుల్లయ్య పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒకు వినతి పత్రం అందజేస్తున్న ఎన్‌జిఒ నాయకులు

విద్యార్థులను అభినందిస్తున్న రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

దంత వైద్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కడప సిటీ

నగరంలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. గత నెల 26, 27 తేదీల్లో విశాఖలో నిర్వహించిన 41వ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ దంత వైద్య కళాశాల హౌసర్జన్ విద్యార్థులు పేపర్ విభాగంలో డాక్టర్ గౌతమి, డాక్టర్ పవన్ సంతోష్, డాక్టర్ సమియా, పోస్టర్ విభాగంలో దంత విద్యార్థులు డాక్టర్ విషిత, డాక్టర్ సాయి మనోజ్ఞ, డాక్టర్ పూజిత, డాక్టర్ హరిత ఉత్తమ ప్రతిభను కనపరిచారు. ఈ సందర్భగా గురువారం రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేఖ వారిని అభినందించారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, విభాగాధిపతి డాక్టర్ సుధ, డాక్టర్ సుధామాధురి, డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ శృతి, డాక్టర్ మనోహర్, డాక్టర్ సువర్ణ సుందర్, విద్యాధర్ వారికి సహకరించారు.

చీఫ్ సెక్రటరీని కలిసిన ఎన్‌జిఒ జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి- కడప అర్బన్

చీఫ్ సెక్రటరీకి శుభాకాంక్షలు తెల్పుతున్న ఎన్‌జిఒ జిల్లా కార్యదర్శి రవికుమార్‌రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వాసి కె. ఎస్. జవహర్ రెడ్డిని ఎపి ఎన్‌జిఒ జిల్లా కార్యదర్శి డి. రవి కుమార్ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం విజయవాడలోని చీఫ్ సెక్రటరీ కలసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా వాసి అత్యుత్తమ కేడర్‌లో ఉండడం జిల్లాకే గర్వకారణం అన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కలసపాడు : మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గురువారంవిద్యార్థులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎఫ్‌సిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్త, థామస్‌రెడ్డి, గీత దంపతుల సహకాంతో దుస్తులు, గొడులు, పుస కాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, చిత్తా, రాజశేఖర్ రెడ్డి. ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 3 నెలలు గడువు పెంచాలి

మాట్లాడుతున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

కడప : పోలీసు శాఖలో విడుదల అయిన ఉద్యోగాల కు కనీస నిర్ణీత గడువు మూడు నెలలు పెంచాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి ఎంత గానో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువ తను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మోసం చేసింది అన్నారు. జాబ్ క్యాలెండర్‌లో రెండు లక్షలకుపైగా ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కనీసం 6,500 పోస్టులు వదలడం దారు ణమని అన్నారు. అతిత్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని ఆయన అన్నారు. సమావేశంలో నగర నాయకులు విజయ్ కుమా,ర్ ప్రసన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్‌కు స్వాగతం

ఒంటిమిట్ట (సిద్ధవటం): తిరుపతి నుంచి శ్రీశైలంకు కాలినడకన పాద యాత్రగా వెళ్తున్న వైసిపి ఎంఎల్ఎ, ప్రభుత్వ చీఫ్‌విప్ పీర్ల జగారెడ్డికి సిద్ధవటం పోలీస్ లైన్ వద్ద మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సయ్యద్ జబహర్‌బాష గురువారం ఘనంగా స్వాగతం పలికారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిరస్థాయిగా ముఖ్య మంత్రిగా ఉండాలని శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్నామని జగ్గారెడ్డి అన్నారు కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సయ్యద్ ఖాజా పీర్, ఎస్. రాజంపేట సర్పంచ్ ప్రతినిధి భవనాసి వెంకటయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మహబూబ్ బాషా, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల ఆకలి కేకలు పట్టవా..?

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

మండలంలోని ఆర్‌టిపిపిలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న ఆందోళనలను, వారి ఆకలి కేకలను ప్రభుత్వం పట్టించుకోదా అని జెఎసి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు జెఎసి ఆధ్వర్యంలో పది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా గురువారం జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కాలనీ గేటు దగ్గర నుండి ప్రాజెక్ట్ మెయిన్ గేట్ వరకు ప్లకార్డు పట్టుకొని, నినాదాలతో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పర్మినెంట్ అంటుంచితే ఇప్పటి వరకు కనీసం అర్ధ రూపాయి జీతం కూడా పెంచలేదని ప్రభుత్వం, యాజమాన్యంపై ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఇచ్చిన హామీని నెరవేరుస్తారనే నమ్మకంతో తమ కుటుంబాలు ఓట్లే కాకుండా తమ బంధువుల ఓట్లు కూడా వేయించామని తెలిపారు.

రామాలయానికి రూ.40 వేలు విరాళం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక వేంపల్లి రోడ్డులోని ఇందిరా కాలనీలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ రామాలయానికి, శ్రీ రామ లక్ష్మణ సీతా సమేత విగ్రహాలకుగాను సీనియర్ పాత్రికేయులు శిరిగిరెడ్డి సదాశివారెడ్డి, ఆయన సతీమణి మహేశ్వరి రూ.40 వేలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని గురువారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటేష్, గోపాల్, బంగారు, నారాయణకు అందజేశారు.

నగదు ఇస్తున్న సదాశివారెడ్డి దంపతులు

జగన్ పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

జగన్ పాలనలో రాష్ట్రంలో విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఎపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు కూడా కార్పోరేట్ స్థాయి ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను అమలు చేసిందన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ఈ పథకాలు అందేవని తెలిపారు.

ప్రజల సౌకర్యార్థం ట్రాక్టర్

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీలో గురువారం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి కొత్త ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ వాహనం ప్రజల సౌక ర్యార్థం ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర. మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షరీఫ్, భరత్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఆయా సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం మునిసిపల్ కమిషనర్ రాముడు నోటిఫికేషన్ విడుదల చేశారు. మూడు వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో 3వ వార్డ్ (జోసఫ్‌పేట)లో ఒక పోస్ట్ మైనారిటీ పురుషులకు, ఇంకో పోస్ట్ ఎస్‌సి పురుషులకు కేటాయించగా, 8వ సచివాలయం (వినాయక నగర్) ఒసి మహిళకు ఒక పోస్ట్ కేటాయించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు మైదుకూరులో నివాసం ఉండి 18ఏళ్లు నిండి 35ఏళ్లలోపు ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలన్నారు. శుక్ర, శనివారాల్లో దరఖాస్తు నమోదు, 4వ తేదీ దరఖాస్తు సేకరణ, 5,6 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. 7వ తేదీ అర్హత కలిగిన వాలంటీర్లకు నియామక పత్రం అందజేస్తామని తెలిపారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కోరారు. మున్సిపల్ పరి ధిలోని ఉల్లిమెల్ల గ్రా మంలో గురువారం ముని సిపల్ వైస్ చైర్మన్ ఎస్ హాఫీజుల్లా, మునిసిపల్ కమిషనర్ వివి నరసిం హారెడ్డి పను లను పరి శీలించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా భూగర్భ డ్రెయినేజీ పనులను పూర్తి చేయాలన్నారు. ఓపెన్ జిమ్‌ను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మురుగు కాలువలు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అక్కడే డాక్టర్ వైఎస్ఆర్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బయోమెట్రిక్ ఏర్పాటు సిగ్గుచేటు : సిఐటియు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆశ కార్యకర్తలకు బయోమెట్రిక్ ఏర్పాటు చేయడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఆశ వర్కర్ల సమస్యలపై ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నజీర్ అహమ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేవలం రూ.6500 వేతనాలు ఇస్తూ వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూన్నారన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం వెంటనే వారికి రూ.26000 వేతనాలు ఇవ్వాలన్నారు. ఎన్‌సిడిసి సర్వేలు వారితోనే చేయిస్తున్నారని, స్వచ్ఛంద కార్యకర్తలు అనే పేరు పెట్టి దాదాపు 13ఏళ్ల పాటు ఎలాంటి పారితోషికం లేకుండా వారితో సేవ చేయుస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుమానాన్ని ప్రదర్శిస్తోందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను కూడా ఎన్నికల్లో ఉపయోగించకూడదని చట్టాలు చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులు, ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు బతికి బట్ట కట్టిన సందర్భాలేవని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా వర్కర్లకు బయోమెట్రిక్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రూ.26000 వేతనాలు ఇవ్వని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నాలో ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హైమావతి, అధ్యక్షులు ఎస్తేరు రాణి, సువర్ణ, ధనలక్ష్మి, విజయలక్ష్మి, మల్లేశ్వరి, లక్ష్మీ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు సత్యనారాయణ

నకిలీకి కేరాఫ్.. ఇండస్ట్రియల్ పార్క్..!

- అక్రమాలకు అడ్డా.. అనుమతిలేని పరిశ్రమలు, గోడౌన్లు అనేకం - పట్టని అధికారులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్ (ఎస్టేట్) నకిలీలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. కొత్తపల్లి రింగ్ రోడ్డు, మైదుకూరు రోడ్డు సమీపాన ఉన్న ఈ ఇండస్ట్రియల్ పార్కులో అనేక రకాల పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలున్నాయి. పరిశ్రమల్లో కొందరు యజమానులు లైసెన్స్ పొందిన పేరుపైన ఉత్పత్తులు తయారు చేస్తుంటే.. మరికొందరు వారికి అనుమతులు లేని ఉత్పత్తులను తయారు చేస్తూ బయట ప్రాంతాలకు తరలిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. రైతుల పంట పొలాలకు సంబంధించిన పివిసి పైపులు ఇళ్లపై కప్పులకు రేకులు, రైతులకు నీటిపారుదలకు ఉపయోగించే ట్యూబులు, పివిసి డోర్లు, రైస్ మిల్లులు, దాల్ మిల్లులు, చీరలకు రంగులు అద్దే పరిశ్రమలు వంటివి ఉన్నాయి. అయితే ఈ పరిశ్రమల యజమానులు అనుమతులు ఉన్న ఉత్పత్తులను తయారు చేస్తూ, అనుమతులు లేని వాటిని కూడా నాణ్యత లేకుండా, నాసిరకం ఉత్పత్తులు తయారు చేసి బయటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనిపై దాడులు నిర్వహించి చర్యలు చేపట్టాల్సిన అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమార్కుల అడ్డాగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ తయారైందనే ఆరోపణలున్నాయి. కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం అతి దగ్గరలో ఉన్న పంచాయతీ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. గోపవరం గ్రామానికి చెందిన ఒక పాడి రైతు షెడ్డు నిర్మాణానికి సంబంధించిన రేకుల ఇండస్ట్రియల్ పార్కులోని ఒక పరిశ్రమంలో తీసుకెళ్లి రేకులతో షెడ్డు వేయగా ఆ షెడ్డు వర్షానికి వెలుస్తోంది. దీనిపై ఆ రైతు పరిశ్రమ యజమానిని నిలదీయగా ఆయన నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని తెలుస్తోంది. మరో రైతు తన పొలంలో పివిసి పైపులు ఏర్పాటు చేసేందుకు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఓ పైపుల ఫ్యాక్టరీ దగ్గరికి వెళ్లగా, ఏ కంపెనీ పేరుతో కావాలన్నా ఆ కంపెనీ పైపులు తయారు చేస్తామని యజమాని చెప్పడంతో రైతు నివ్వెరపోయాడు. పలు రకాల కంపెనీలకు చెందిన ముద్రలను పరిశ్రమ యజమానులు తయారు చేయించుకుని ఆ కంపెనీ ముద్రలతో నాసిరకం పైపులను తయారు చేయిస్తున్నారని ఆరోపణ లున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇండస్ట్రియల్ పార్కుపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు. నాణ్యత లేని ఉత్పత్తులు, నకిలీ ఉత్పత్తులను తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎపిఐఐసి కాలనీ సూచిక బోర్డు

క్రీడల్లోనూ ఉన్నతంగా రాణించాలి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న పాఠశాల యాజమాన్యం, అధికారులు

ప్రజాశక్తి - ఖాజీపేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఉన్నతంగా రాణించాలని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డిప్యూటీ డిఇఒ రాజగోపాల్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ జిలాని బాషా, ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 విభాగాల్లో ఖోఖో పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై జ్యోతి ప్రజ్వలనతో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్కూల్ అంటే చదువే కాదు.. క్రీడలు కూడా అందులో భాగమని భావించి 20 మంది పిఇటిలతో బీరం విద్యా సంస్థలు ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై శ్రద్ధ పెట్టిందన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, మానసిక ఏకాగ్రత, తెలివితేటలు పెరుగుతాయన్నారు. ఆటల్లో రాణించే విద్యార్థులు విద్యలో కూడా ముందుంటారని తెలిపారు. కార్య క్రమంలో పాఠశాల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడలు తమ పాఠశాలలో నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని పిఇటిలు ముందుండి నిర్వహించినందుకు అభినందించారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలి

ప్రజాశక్తి - కడప

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని, వారి పట్ల చులకన భావం ఉండకూడదని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత సూచించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును కడప జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ భవన్ లో నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల వారి పట్ల చులకన భావన ఉండకూడదు. వారికి సంఘంలో సమాన గౌరవం కలిగి ఉండేలా చూడాలి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **ఒంటిమిట్ట:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి బస్టాండ్ మీదుగా కోదండరామ దేవాలయం సర్కిల్ నుండి గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు ఎయిడ్స్ కు మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని గ్రామ పురవీధులలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హిమశ్వేత, సిహెచ్ఒ నాగరాజురావు, హెల్త్ సూపర్‌వైజర్ బాష, ఆశావర్కర్లు పాల్గొన్నారు. **కొండాపురం :** కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. వి.సుజాత ఆధ్వర్యంలో కొండాపురం శ్రీ శివసాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్‌కుమార్ రెడ్డి, విద్యార్థులు పురవీధుల్లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. వారిచే ఆరోగ్య కార్యకర్త నాగరాణి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎద్దుల సాంబశివారెడ్డి, ఎంపిహెచ్ఇఒ.లు ధనలక్ష్మి, బాల నరసింహులు, పిహెచ్ఎన్ కళావతి, ఆరోగ్య కార్యకర్తలు, సిహెచ్ఒలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఎయిడ్స్‌పై జాగ్రత్తలు పాటిస్తే హెచ్ఐవిని అరికట్టవచ్చని మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీపిక పేర్కొన్నారు. మోరగుడి పిహెచ్‌సి కేంద్రం వద్ద ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రాజేశ్వరి, సూపర్‌వైజర్ ఓబులేసు, సరస్వతి, స్టాఫ్‌నర్స్‌లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** ప్రపంచ ఎయిడ్స్ దినం సంధ్భంగా గురువారం స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జి.బాలకొండ్రాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సిహెచ్ఒ వెంకటసుబ్బమ్మ, సూపర్‌వైజర్ బి.కృష్ణప్రియ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **చాపాడు :** ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని డాక్టర్ శ్రీవాణి తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం చాపాడు గ్రామ పురవీధుల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రాముడు, సూపర్‌వైజర్ సరస్వతి, ఎఫ్‌పిఎస్ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **ముద్దనూరు :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరిష్మా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక, మండలంలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ మహదేవ యాదవ్, సూపర్‌వైజర్ శోభా కుమారి, ఎంఎల్ పిలు, ఆరోగ్య కార్యకర్త స్వర్ణ కుమారి, ఫార్మాసిస్టు జగదీష్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** ప్రాణాంతమైన హెచ్ఐవి వ్యాధి బారిన యువత పడవద్దని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆర్ఆర్‌సి, ఎన్ఎస్ఎస్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేర్వేరుగా స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ యోగాంజినేయులు, తాళ్లపల్లి వైద్యురాలు స్వాతిసాయి, డాక్టర్ తాజుద్దీన్, డాక్టర్ వైద్యనాథ్, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, సిహెచ్ఒ వెంకటరత్నం, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి ఫీజికల్ డైరెక్టర్ తేజేంద్ర, ఐక్యు ఎసి కో- ఆర్డినేటర్ డాక్టర్ సతీష్, డాక్టర్ నాగలక్ష్మిదేవి, అధ్యాపకురాలు కుమారి కళ్యాణి, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హనీఫ్ బాబా పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కడప ఆదేశాల మేరకు కామనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో కామనూరు, గోపవరం, పెన్నానగర్, ఈశ్వర రెడ్డి నగర్, సోముల వారిపల్లె, భగత్‌సింగ్ కాలనీ, దొరసానిపల్లెలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, సిహెచ్ఒ క్రిష్ణమ్మ, హెచ్ఇ శోభారాణి, సూపర్‌వైజర్ వర ప్రసాద్, చంద్రకళ, డిపిఎంఒ శీను, తేజ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పులివెందుల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా పులివెందుల ఎయిడ్స్ నివారణ సంస్థ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నల్లపురెడ్డిపల్లి మెడికల్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్, ఐసిటిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, ఎస్‌టిడి కౌన్సిలర్ బాదల్‌వల్లి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు బాలనారాయణ, సాయిలీల, ప్రవల్లిక, రామగంగిరెడ్డి, నల్లపురెడ్డి పల్లి నోడల్ ఆఫీసర్ సతీష్ పాల్గొన్నారు. **మైదుకూరు :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాల ఆధ్వర్యంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వెంకటరామిరెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాసులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **మైలవరం :** రాజా ఫౌండేషన్‌లో ఉన్న డాడీ హోమ్ అనాథలకు, అభాగ్యులకు, వృద్ధులకు, చిన్నారులకు అండగా ఉందని జమ్మలమడుగు రోటరీ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. దుప్పట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ముద్దనూరు ఎఒ మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, వద్దిరాల, మైలవరం హెచ్ఎంలు రంగేశ్వర్‌రెడ్డి, పరమేశ్వరయ్య, ఇరిగేషన్ ఎఇ గౌతమ్‌రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు శ్రీనివాసు, సంజీవరాయుడు, గురుప్రసాద్, పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** హెచ్ఐవి రోగులకు అందించే సేవలు ఎంతో ప్రాముఖ్యం వహిస్తాయని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు. ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ సూర్య నాగలక్ష్మి, శ్రీనివాసులు, పిపి యూనిట్ వైద్యాధికారి ఇలియారాణి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్‌కుమార్, పుల్లయ్య, లక్ష్మిప్రసన్న, డాక్టర నజీర్, ఎఆర్‌టి కేంద్రం రామకృష్ణారెడ్డి, బాషా, గోవిందరెడ్డి, రేవతికుమార్, వినయ్‌బాబు, క్షయ నివారణ సిబ్బంది పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** మండల పరిధిలోని చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సురేష్మ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం ర్యాలీ నిర్వహించారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత

ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - వేంపల్లె

జిల్లా పర్యటనలో భాగంగా ఇడుపులపాయకు శుక్రవారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఏర్పాట్లులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా ఉండాలని ఎస్‌పి అన్బురాజన్ అధికారులను ఆదేశించారు. ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని పలు ప్రాంతాలను గురువారం ఆయన జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్ ఇడుపులపాయ పర్యటన నేపథ్యంలో ఎస్‌పి కాన్వాయి రిహార్సల్ నిర్వహించారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్, హెలి ప్యాడ్, గెస్ట్‌హౌస్, అయా ప్రదేశాల్లో చేపట్టవలసిన భద్రతా చర్యలపై పోలీసు అధికారులకు ఎస్‌పి దిశానిర్దేశం చేశారు. అనుమతి ఉన్న వారికే ఇడుపులపాయలోకి పంపేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పోలీసు అధికారులు, ఆర్‌కె వ్యాలీ సిఐ గోవిందరెడ్డి ఉన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: KADAPA

O.S.No: 494/2021

Karnataka Bank Ltd., KadapaRep. by its Branch Manager. **...Plaintiff**

Vs

Majjari Ramachandra and 2 others. **...Defendants**

To,

Majjari Ramachandra, S/o.M.Nagalakshumaiah, R/o.Nagasanipalli (Vill), Khajipet Mandal, Kadapa District.

NOTICE TO DEFENDANT NO-1

Take notice that the plaintiff has instituted a suit against you for recovery of Rs.2,67,079-50 Paise you are hereby summoned to appear in the Court inperson or by' a pleader duly instructed and able to answer all material questions. on 20-12-2022 at 10-30 AM in the forenoon without fail, otherwise the matter will be decided against you as per law.

//By Order of the Court//

A.RAVINDRANATH

Advocate For Plaintiff

KADAPA, A.P.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి స్కూల్ విద్యార్థులు హ్యాండ్ బాల్ గేమ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షణీయమని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కెవిఎస్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో గురువారం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నవంబర్ 30న కడప డిఎస్ఎలో ఎస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ గేమ్ పోటీలు నిర్వహించారన్నారు. కీడాకారులు అండర్-17 విభాగంలో ఎం సుబ్బరాయుడు, అండర్-14 విభాగంలో కె అమీర్ ఎంపికయ్యారన్నారు. పాఠశాల పిఇటి రవికేశవను అభినందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

జిల్లాస్థాయిలో నిర్వహించిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ రాధా ఎంకె నాయర్ తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పర్యావరణ వ్యవస్థ అవగాహన సదస్సు-2022లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు షేక్ ఆషిఫా, హఫ్సా ఆసరా, పి.శ్రీకాంత్, జి శివవీణ ఆరోగ్యం-పరిశుభ్రత అంశంపై సమాజానికి ఉపయోగపడే అంశాన్ని విద్యార్థులు ప్రదర్శించారన్నారు. ఈ అంశాన్ని నిర్వాహకులు మెచ్చుకొని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. ఈ నెల 9,10,11 తేదీల్లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎన్‌సిఎస్‌సి సదస్సులో పాల్గొనేదుకు విద్యార్థులకు అవకాశం వచ్చిందన్నారు. శ్రీహరికోట సందర్శనకు కూడా విద్యార్థులకు అవకాశం వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ వి జయచంద్రారెడ్డి, డైరెక్టర్ వి లోహిత్‌రెడ్డి, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో సిబ్బంది

ఉపాధ్యాయులపై ప్రభుత్వ తీరు సరికాదు

ప్రజాశక్తి - వేంపల్లె

ఉపాధ్యాయులపై వైసిపి ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం శోచనీయమని ఆమ్ అద్మీ పార్టీ జిల్లా కో- ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ పేర్కొన్నారు. వేంపల్లెలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి ఉపాధ్యాయులతో ఓటమి అవుతుందనే భయం ఇప్పటి నుంచే పుట్టిందన్నారు. ఆ భయంతోనే ఎన్నికల విధులకు ఉపాధ్యాయులను దూరం పెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. సమస్యలు పరిష్కారం కోసం ధర్నాలు చేస్తుంటే వాటిని అడ్డుకొనేందుకు ఉపాధ్యాయులకు పోలీసులు నోటీసులు ఇవ్వడం దారుణమని అన్నారు. వైకాపా ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీలను నేరవేర్చలేని స్థితిలో ఉండడంతో రాబోవు ఎన్నికల్లో పార్టీని ఉపాధ్యాయులు ఓడిస్తారనే భయంతోనే ఎన్నికల విధులకు దూరంగా ఉంచినట్లు స్పష్టంగా తెలుస్తున్నదని వారు విమర్శించారు. విద్య, వైద్య రంగాలను మెరుగు పరచాల్సిన ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు. మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్య నిషేధం విధించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఆమ్ అద్మీ పార్టీ కార్యకర్త సలీం, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

9 నుంచి 'ఉక్కు' పాదయాత్ర

జమ్మలమడుగు రూరల్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నుండి మండల పరిధిలోని కన్యతీర్థం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు అఖిలపక్షం నేతలు పేర్కొన్నారు. పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వివేకానంద జూనియర్ కాలేజిలో అఖిలపక్షం నేతలు పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలే వెంకటసుబ్బారెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, సిపిఎం నాయకులు శివ నారాయణ, బిఎస్‌పి నాయకులు మరి ప్రకాశం మాట్లాడుతూ విభజన చట్టంలోని ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం స్పష్టంగా ఉన్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారినప్పటికీ పరిశ్రమ నిర్మాణానికి నోచుకోకపోవడం రాష్ట్ర ప్రజల యొక్క దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ప్రసాద్, ఎఐటియుసి నాయకులు చాంద్‌బాషా, లోకేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, ఆర్‌డియుఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఎస్‌ఎఫ్ఐ వినయ్‌కుమార్, సిఐటియు, సిపిఐ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో వ్యక్తి మృతదేహం

మైదుకూరు : మైదుకూరు బస్టాండ్ ఆవరణలో గురువారం ఉదయం ఓ వ్యక్తి మరణించి ఉండడాన్ని ప్రయాణికులు గుర్తించారు. అతను మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శెట్టివారిపల్లె గ్రామానికి చెందిన గిరి దాల నాగయ్య (40)గా గుర్తించారు. మృతుడు బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాగయ్య మృతదేహం

In the Court of the Principal Senior Civil Judge :: Kadapa

I.A. No. 1826 / 2017

O.S.No.204 / 2007

Kapil Chit Funds Private Ltd., represented by its Recovery Manager ....Petitioner

Vs

1. A. Amarnatha Reddy, S/o. A. Sidda Reddy, aged about 39 years, Conductor, APSRTC. Rayachoty, R/o D.No. 1/131. Alimabad Street, Rayachoty.
2. M. Chand Basha, S/o. M. Chinnappa, aged about 34 years, Conductor, APSRTC. Rayachoty, R/o D.No. 26/103-A, Bethal Colony, Rayachoty.
3. R. Chandrayudu, S/o.R. Nagulaiah, aged about 31 years, S.G. Teacher, MPP School, T. Sakibanda, Chinnamandem, Rayachoty, R/o Abbavaram Vandlapalli Village, Rayachoty.

....RespondentsNo.2,3 & 5

NOTICE

పై నెంబర్ లోని పిటషనర్ కంపెనీ 2,3 మరియు 5వ రెస్పాండెంట్స్ అయిన మీ మీద పై నెంబర్ పిటిషన్ ను దాఖలు చేసినందున యిందువిషయమై మీ హాజరుగాను 09.12.2022న వాయిద ఉన్నది. ఆ తేది న ఉదయం 10.30 గంటలకు ఖుద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై అక్షేపణలు ఉన్నయెడల కోర్టువారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

(కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు)

M. Nagi Reddy
వాదిదా 09.12.2022 Advocate, Kadapa

బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి 'ఎ' గ్రేడ్

ప్రజాశక్తి - బి.కొత్తకోట

బి.కొత్తకోట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఎ గ్రేడ్ ర్యాంక్ దక్కింది. గురువారం ఆసుపత్రి బృందం మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆసుపత్రికి కావాల్సిన పరికరాలను మంజూరు చేయించారని తెలిపారు. నాడు-నేడుతో ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ఆసుపత్రి వైద్యులు ఎం.ఆర్.కిరణ్, డాక్టర్ హసీనా, డాక్టర్ ఆరీఫ్ ఖాన్, డాక్టర్ సత్యమూర్తి, డాక్టర్ చరిత, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించారని పేర్కొన్నారు. పై అంశాలలో మంచి ఫలితాలు సాధించినందుకు ప్రభుత్వం ఏ గ్రేట్ ర్యాంకు ప్రకటించిందన్నారు. ఆస్పత్రికి ఏ గ్రేడ్ ర్యాంకు రావడంపై డాక్టర్లు, వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మెరుగ్గా పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

సప్లయ్ ఛానల్లేవీ?

మైలవరం, ఎల్ఎస్‌పి పనుల్లో అయోమయం

అన్నమయ్య రిజర్వాయర్ నిర్వాసితులు గాలికి

సాగునీటి ప్రాజెక్టుల పురోగతి ప్రశ్నార్థకం

జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 టెండర్లు ఎప్పుడో?

నేడు కడప జిల్లాకు సిఎం వైఎస్ జగన్ రాక

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సప్లయ్‌ఛానళ్ల సమస్య వెంటాడుతోంది. రూ.400 కోట్లు కేటాయిస్తే ఎనిమిది లక్షల ఎకరాల్లో సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ పాలకులకు పట్టని వైనం ఆందోళన కలిగిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో 'తాము అధికారంలోకి వస్తే సర్వరాయసాగర్ దగ్గర నుంచి మిగిలిన ప్రాజెక్టుల పనులు పరుగులు తీస్తాయని, మూడేళ్ల వ్యవధిలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడమే గాకుండా ఉత్పత్తిని సైతం చేపడతామని' ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీ అమలుకు ఆమడదూరంలో నిలిచింది. గండికోట నిర్వాసితులకు పరిహారం చెల్లించి పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తామని హామీనిచ్చి విస్మరించారు. వరద విలయం ధాటికి అన్నమయ్య రిజర్వాయర్ పరిసర ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడిన నిర్వాసితుల పరిరక్షణకు ఇచ్చిన హామీ పునాధులను దాటలేదు. జిల్లాలో రూ.12 వేల కోట్లతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో రెండ్రో జులపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లా పర్యటన నేపథ్యంపై కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. జిల్లా ప్రగతికి చుక్కానిగా మారిన ఉక్కు పరిశ్రమ రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ, ఆర్కిటెర్ యూనివర్శిటీ, కాలేటివాగు, కుందూ-పెన్నా, చిత్రావతి-పార్నపల్లి ఎత్తి పోతలు, రాజోలి, జొలదరాశి ప్రాజెక్టుల పురోగతి ఆశించిన రీతి సాగడం లేదు. చిత్రావతి రిజర్వాయర్ మరమ్మతులు, బోటు షికారు చేయనున్న నేపథ్యం మైలవరం, ఎల్ఎస్‌పి పనులు నిలిపివేతకు ఏం సమాధానం చెఉతార వేచి చూడాల్సి ఉంది. గండికోట నిర్వాసితులకు పరిహారం చెల్లించి పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేస్తామని హామీనిచ్చారు. గండికోట నిర్వాసితులకు రూ.మూడు లక్షల అదనపు పరిహారాన్ని చెల్లింపులు చేయడంలో మీన మేసాలు లెక్కించడం విస్మయాన్ని కలిగిస్తోంది. 2019 ఫిబ్రవరిలో జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనుల్ని రద్దు చేసి రివర్స్ టెండరింగ్ పేరుతో 25 శాతంలోపు పనులు జరిగిన కాంట్రాక్టులను రద్దు చేసిన సంగతి తెలిసిందే. మూడేళ్లు గడిచినప్పటికీ పెండింగ్ పనుల్ని చేపట్టిన దాఖలాలు లేవు. రూ.564 కోట్లతో చేపట్టిన కుందూ-పెన్నా ఎత్తిపోతల పథకం, రూ.1357 కోట్లతో 2.95 టిఎంసిల సామర్థ్యం కలిగిన రాజోలి జలాశయం పనులు, రూ.312 కోట్లతో జొలదరాశి రిజర్వాయర్ పనుల్ల ఆశించిన పురోగతి కనిపించడం లేదు. జిఎన్ఎస్ఎస్ కెనాల్ నుంచి రాయచోటికి కృష్ణాజలాలను తరలించాలనే ఉద్దేశంతో రూ.1272 కోట్లతో కాలేటివాగు ఎత్తిపోతల పథకం నత్తనడకన సాగుతోంది. రూ.347 కోట్లతో వైఎస్ఆర్ బోధనాస్పత్రి, రూ.107 కోట్లతో రిమ్స్‌లో కేన్సర్ ఆస్పత్రి, మానసిక వికలాంగుల బ్లాక్ పనులు పూర్తి చేసిన దాఖలాల్లేవ్. జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లి దగ్గర రాయలసీమ హైగ్రేడ్ స్టీల్ పేరుతో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. మూడేళ్లు గడువు ముగుస్తున్న ప్పటికీ సంక్షేమం మినహా అభివృద్ధి ఆనవాళ్లే కనిపించడం లేదు. గండికోట జికెఎల్ఐ ద్వారా రూ.1200 కోట్లతో చేపట్టిన డ్రిప్ ఇరిగేషన్ ఎప్పటికి సాకార మవుతుందో తెలియడం లేదు. ఉమ్మడి కడప జిల్లాలోని 15 సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో సప్లయ్‌ఛానళ్లు, డిస్ట్రిబ్యూటర్లు లేకపోవడంతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. రూ.400 కోట్లు కేటాయిస్తే సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరందించే అవకాశాలు పట్టని నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. వీటితోపాటు రాష్ట్రంలో నిర్మాణ దశల్లో ఉన్న మూడు మెడికల్ కళాశాలల్లో పులివెందుల ఒకటి. ఇది ఎప్పటికి సాకారమవుతుందో తెలియడం లేదు. రూ.12 వేల కోట్లతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితాలు కనిపించకపోవడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి పర్యటన సందర్భంగా పులివెందు ల అభివృద్ధి పనుల తీరును పర్యవేక్షించడంలోని శ్రద్ధ, జిల్లా పురోగతి పట్ల చూ పించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది.

అందుబాటులోకి గోదాములు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

రైతులు ధాన్యం, ఇతర పంటల ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు అవసరమైన గోదాములను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి అహ్మద్ బాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గిరీష మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశలో ఆరు బహుళార్ధసాధక సౌకర్యాల కేంద్రాలు మంజూరు కాగా అన్ని ప్రగతిలో ఉన్నాయన్నారు. రెండో దశలో ఎంపికైన వ్యవసాయ బహుళార్ధసాధక సౌకర్యాల కేంద్రాల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మొదటి, రెండవ దశలో జరుగుతున్న పనులను ముమ్మరం చేసి రైతులకి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. మూడో దశలో చేపడుతున్న గోదాముల ఏర్పాటుకు వేగంగా స్థల ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. అంతకు ముందు విజయవాడ నుంచి మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ మూడవ దశ ల్యాండ్ అలాట్మెంట్, బిల్ పేమెంట్స్ తదితర అంశంపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి అహ్మద్ బాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో దశలో చేపడుతున్న గోదాముల ఏర్పాటుకు వేగంగా స్థల ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వీలైనంత త్వరగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రెండవ, మూడవ దశలో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ ల్యాండ్ అలాట్మెంట్, బిల్ పేమెంట్స్ పెండింగ్ లేకుండా త్వరగా క్లియర్ చేయాలి అన్నారు. రెండవ దశలో మంజూరైన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్‌ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. మూడో దశలో చేపడుతున్న గోదాముల ఏర్పాటుకు వేగంగా స్థల ఎంపిక చేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏ ప్రాంతానికి చెందిన వ్యాపారులైనా రైతు నుంచి నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేసేలా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ప్రభుత్వ ఆశయం సిద్ధించేలా అధికారులందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువ కింద జిల్లాలో పాల సేకరణ పెంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిసిఒసి గురుప్రకాష్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి గుణశేఖర్ పిల్లై, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

పేదల భూములు కబ్జాకు యత్నం

అడ్డుకున్న గ్రామస్తులు

నిరసన తెలుపుతున్న దళితులు, నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండలంలో ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇదే తరహాలో పోలి రెవెన్యూ గ్రామ పరిధిలోని ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని వైసిపి నాయకులు ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2002వ సంవత్సరంలో భూములు లేని నిరుపేద దళితులకు ఇళ్ల స్థలాలకు 831-బి సర్వే నెంబర్‌లో ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున 170 మందికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. నాడు ఆ ప్రాంతంలో నీటి సౌకర్యం లేకపోవడం వలన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో జాప్యం చేయడంతో ఆ భూమిని కూడా స్వాహా చేసేందుకు జెసిబి, డోజర్లు పెట్టి చదును చేస్తుండగా గురువారం గ్రామస్థులు, ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో దళితులు మూకుమ్మడిగా వెళ్లి చదును కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఆక్రమిత భూమిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు, గ్రామస్తులు మాట్లాడుతూ కొండల్లో, గుట్టల్లో తమకు మంజూరు చేసిన భూములను కూడా ఆక్రమిస్తే తామెక్కడ నివసించాలని ప్రశ్నించారు. దళితుల భూముల జోలికొస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. తమకు కేటాయించిన భూమికి సమీపంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద స ృష్టి కేంద్రాలను అడ్డుపెట్టుకొని, వాటి ముసుగులో వాటికి సమీపంలోని వందల ఎకరాల భూమిని స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తూ తమ ఇళ్ల స్థలాలను కూడా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని ఇళ్లు లేని నిరుపేద దళితులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కలుగజేసుకుని తమ భూములు తమకు దక్కేలా చూడాలని దళితులు మొరపెట్టుకుంటున్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

'లయన్స్' ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రాయచోటి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో లయన్ కూన విజయ్ కుమార్ (విజయ్ రెడీమేడ్స్) ఆర్థిక సౌజన్యంతో కంసల వీధిలో సుమారు వంద మంది యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉందని ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గోరువెచ్చటి నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు. అనంతరం దాత లయన్ కూన విజయ్ కుమార్ మాట్లాడుతూ తన వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే యాచకులకు దుప్పట్లు ఇవ్వాలని పేర్కొన్నారు. యాచకులు రోడ్లపైన ఎక్కడ పడితే అక్కడ నిద్రిస్తుంటారని, చాలా ఇబ్బంది పడతారని ఉద్దేశంతోనే దుప్పట్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్ చంద్ర, లయన్ చాన్‌బాషా, లయన్ వెంకట చలపతి, లయన్ ఆనంద్, విజయ్ రెడీమేడ్ సిబ్బంది పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** మండలంలోని వెలుగు వృద్ధాశ్రమంలోని 50 మంది వృద్ధులకు కంచి లక్ష్మమ్మ, చంగారెడ్డి గార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె కె.నిర్మలాకుమారి, అల్లుడు శంకర్‌రెడ్డి, మనుమడు దేవీనాథ్‌రెడ్డిలు దుప్పట్లు పంపిణీ చేసారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులను ప్రేమతో పలకరించారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో పుణ్యమన్నారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంత మంది వృద్ధులకు సేవలు అందజేస్తున్న వెలుగు యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి, వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్‌రెడ్డికి సన్మానం

పీలేరు: మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథ్‌రెడ్డిని వైసిపిలో చేరాలని కె.వి.పల్లి జడ్‌పిటిసి గజ్జల శృతిరెడ్డి, వైసిపి యువ నాయకులు శీన్‌రెడ్డి ఆహ్వానించారు. గురువారం మండలంలోని గర్నిమిట్టలోని వారి నివాసానికి వచ్చిన శ్రీనాథరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వైసిపిలోకి వస్తే బాగుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు యర్రంరెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, రవి, సుబ్బా రెడ్డి పాల్గొన్నారు.

రైతుల బలవంతపు మరణాలు అధికం : కాంగ్రెస్

రాయచోటి టౌన్ : 1995 నుంచి 2020 వరకూ దేశ వ్యాప్తంగా మూడున్నర లక్షల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని డిసిసి మైనార్టీ ప్రెసిడెంట్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరమూ దేశంలో 12 వేల మందికి పైగా స్వంత భూమి ఉన్న సన్న,చిన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల పేరుతో నగదు బదిలీ పథకాలు సహా అనేక వ్యవసాయ రంగ పథకాలు నామమాత్రంగా అమలు చేస్తున్నారని మండి పడ్డారు. ముఖ్యమైన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించకపోవడంతోనే రైతుల ఆత్మహత్యలు అధికమయ్యాయని చెప్పారు. వ్యవసాయ రంగంలో పథకాలు అమలు అవుతున్నప్పటికీ, అవి రైతులందరికీ చట్టబద్ధత హక్కుగా కాకుండా, ప్రభుత్వాల దయా దాక్షిణాల మీద ఆధారపడడం శోచనీయమని వాపోయారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైతు చట్టాలకు చట్టబద్ధత హక్కు కల్పిస్తూ రైతాంగం వ్యవస్థకు భారీ స్థాయిలో బడ్జెట్ విడుదల చేయాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

కరాటే పోటీల్లో క్లబ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులతో మాస్టర్

ఆల్ ఇండియా నేషనల్ ఐఎస్‌కె కరాటే ఆన్‌లైన్ ఛాంపియన్‌షిప్ 2022 కరాటే పోటీల్లో మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు సత్తా చాటారు. మదనపల్లి యూత్ కరాటే క్లబ్ చిన్నారులు 7 గోల్డ్ మెడల్స్, 8 సిల్వర్ మెడల్స్, 4 బ్రాన్స్ మెడల్స్‌తో విజయకేతనం ఎగుర వేశారు. కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు పట్టణంలో గ్రాండ్ మాస్టర్ డాక్టర్ మురుగన్ కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా నేషనల్ ఐఎస్‌కె కరాటే ఆన్‌లైన్ ఛాంపియన్‌షిప్ 2022 కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ నిర్వాహకులు సురేష్ మాట్లాడుతూ మదనపల్లె యూత్ కరాటే క్లబ్ చెందిన19 మంది కరాటే విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాన్స్ మెడల్స్ సాధించారన్నారు. తన వద్ద శిక్షణ పొంది ఇంతటి విజయం సాధించిన తన విద్యార్థులను చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు ప్రోత్సాహం, కరాటే విద్యార్థుల హార్డ్ వర్కే ఈ విజయానికి కారణమన్నారు. కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు కరాటే మాస్టర్ సురేష్‌ను, కరాటే కోచ్ మణిసాయిలను అభినందించారు. ఈ కరాటే పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ, రాష్ట్రాల నుంచి కరాటే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మదనపల్లి యూత్ కరాటే క్లబ్ కార్యదర్శి ఎం.మణి సాయి, సీనియర్ కరాటే మాస్టర్లు టి.మహేశ్వర్, షేక్ మిస్బా పాల్గొన్నారు.

4న కిడ్నీ పరీక్ష శిబిరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక మల్లికార్జున సర్కిల్లోని ఎన్‌జిఒ హోమ్‌లో ఈనెల 4వ తేదీన ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ప్రోస్టేట్, కిడ్నీ ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, సెక్రటరీ సి.రెడ్డిశేఖర్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో ఆద్య హాస్పిటల్ కిడ్నీ కేర్ సెంటర్ డాక్టర్లు సనత్‌రెడ్డి, భవాని మోహన్ రాజు, పావనిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్, యూరోఫ్లోమెట్రీ పరీక్ష, సీరం పిఎస్ఏ పరీక్ష, రూ.3 వేలు విలువ చేసే పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని 45 ఏళ్ల పైబడిన పురుషులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రామరాజు లేకపోవడం తీరని లోటు

ప్రజాశక్తి-సుండుపల్లె

షావుకారి చమర్తి రామరాజు మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటని వైసిపి నాయకులు ఎర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, గాలివీటి విజయ్‌సాగర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏటిగడ్డరాచపల్లెకు చెందిన షావుకారి చమర్తి రామరాజు సాంవత్సరీకానికి వారు హాజరై నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సహయ సహకారాలు అందించారన్నారు. అనంతరం కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ నాయకులు మిన్నమరెడ్డి, గంగిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు మహేశ్వర్ రెడ్డి, వీరబల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, చమర్తి సుబ్బరాజు, మండల నాయకులు పల్లం చందు, తిరుపాల్ నాయక్, నారాయణరాజు, సలీం, అరుణ్ కుమార్, జనసేన పార్టీ నాయకులు హాజరయ్యారు.

ఉత్తమ ఐసిటిసి కౌన్సిలర్‌గా వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో సమాజ శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషి చేసిన ఉద్యోగులకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రతిభ పురస్కారాలను అందజేశారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసిలో కౌన్సిలర్‌గా పనిచేస్తున్న వెంకటసుబ్బయ్యకి గురువారం అడిషనల్ డిఎంహెచ్ఒ శైలజ చేతుల మీదుగా ఉత్తమ ఐసిటిసి కౌన్సిలర్‌గా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ రోగులకు చేసిన సేవలను గుర్తించి జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో ఎయిడ్స్ రోగులకు మరింత సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పురాష్కారం అందుకుంటున్న వెంకటసుబ్బయ

ఎపి టూరిజం కౌన్సిల్ సభ్యులుగా షాకీర్

ప్రజాశక్తి-పీలేరు

అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ పర్యాటక కౌన్సిల్ సభ్యులుగా పీలేరుకు చెందిన షేక్ షాకీర్‌ను నియమిస్తూ కలెక్టరు నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నియామక పత్రాన్ని అందుకున్న షాకీర్ మీడియాతో మాట్లాడుతూ తన ఈ నియామకానికి సూచించిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, సహకరించిన పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. జిల్లా స్థాయిలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తూ, జిల్లా అభివృద్ధికి ఉన్న అన్ని రకాల అవకాశాలను అంది పుచ్చుకుంటూ కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలియజేశారు.

మాజీ జడ్‌పి చైర్మన్ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - చిన్నమండెం

మండల కేంద్రంలోని చిన్నర్సపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు విచ్చేసిన టిడిపి నాయకులు, మాజీ జడ్‌పి చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం చిన్నర్సపల్లిలో పర్యటించారు. గ్రామంలో వెలిసిన పేరయ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన దళితవాడకు చెందిన వ్యక్తి ుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామయ్య, మల్లికార్జున, తెలుగు యువత మండల అధ్యక్షులు తౌహీద్‌ఖాన్, గోపాల్ రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి

రీసర్వే త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో రీసర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ గిరీష, జేసి తమీమ్ అన్సారీయా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం క్రింద భూ హక్కు పత్రాలను పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు వేల గ్రామాలలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదార్ డీడ్, ఫోటో అప్లోడ్ తదితర పెండింగ్ ఉన్న ప్రక్రియలు అన్నీ కూడా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. నోటీసులు జాగ్రత్తగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్, 9-2 నోటీసులు, 22-ఏ లేయర్ చాలా గ్రామాల్లో త్వరగా పూర్తిచేయాలన్నారు. త్వరలో మరో రెండు వేల గ్రామాలలో రీసర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి పదో తేదీలోగా ఏదో ఒక రోజు తహసీల్దార్ లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విఆర్‌ఒలు అందరూ కూడా క్షేత్రస్థాయిలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్యూరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ కొన్ని గ్రామాల్లో పికప్ చేయాలన్నారు.కార్యక్రమంలో భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్ పాల్గొన్నారు.

9న కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలు

ప్రజాశక్తి - రాయచోటి

కళా ఉత్సవంలో భాగంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంయుక్త కడప జిల్లా (కడప డివిజన్, ప్రొద్దుటూరు డివిజన్ , రాయచోటి డివిజన్)లో డివిజనల్ స్థాయి పోటీలు ఈనెల 9 తేదీల్లో ఆయా డివిజన్‌లలో డిప్యూటీ డిఇఒల సమక్షంలో పోటీలు నిర్వహిస్తారని డైట్ ప్రిన్సిపల్ రాఘవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీలు జిల్లా శిక్షణ సంస్థ (డైట్)లో నిర్వహిస్తామన్నారు. పది విభాగాల్లో నిర్వహించబోయే పోటీలకు ప్రభుత్వ, ప్రయివేట్ యాజమాన్య పాఠశాలలలో 9,10,11,12 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఒక బాలుడు,. ఒక బాలిక మాత్రమే అర్హులున్నారు. శాస్త్రీయ , జానపద సంగీతము, డ్రమ్ము, తబలా, కంజీర, కాంగో, వీణ, వయోలిన్, సితార, సరోద్, సహనాయి, సంతూర్ మొదలగు తీగ వాయిద్య వాయించాలన్నారు. పది విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. పాల్గొన దలచిన విద్యార్థుల వివరాలు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డైట్ గూగుల్ ఫార్మ్‌లో ఈనెల 5 లోపుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న ఉద్యాన శాఖ అధికారి

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-రామాపురం

మామిడి తోటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారి టి.నాగమణి పేర్కొన్నారు. మండలంలోని సుద్దమల్ల గ్రామంలో గురు వారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి పూత ,పిందె సమయంలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడిలో పూత ఒకే సారి రావడానికి, పూల శాతం పెరగడానికి 13-0-45 (మల్టీ.కె) 10గ్రా. లీటర్ నీటికి సాల్యు బోరాన్ 2 గ్రా. లీటర్ నీటికి జింక్ సల్ఫేట్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పచ్చి పూత దశలో ఆశించే తేనె మంచు పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు నివారణకు ఇమిడ్క్లోప్రిడ్ 0.4మి లీ. లీటర్ నీటికి కంటాఫ్ 2 మి.లీ లీటర్ నీటికి, ఆజాడిరెక్టిన్ 2మి.లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వృద్ధునికి మందులు పంపిణీ

ప్రజాశక్తి -బి.కొత్తకోట

అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడికి యంగ్ఇండియా సేవా సమితి సంస్థ సభ్యులు ఆసరాగా నిలిచారు. మండల పరిధిలోని పోతిపేటలో నివాసముంటున్న కె.నారాయణస్వామి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మంచానికే పరిమితమయ్యారు. అనారోగ్యంతో ఉన్న వృద్ధుడికి రెండు నెలలకు సరిపడే మందులను సంస్థ సభ్యులు అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో మ రిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వినోద్, ఎస్ఎంఎ నిర్మల, ఆశా, పద్మ, మహేష్, పవన్నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

కుస్తీ పోటీల్లో అన్నమాచార్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- రాజంపేట

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఉత్తరప్రదేశ్ అయోధ్య లోని నందినీ నగర్ కళాశాల నవంబర్ 24వ తేది నుంచి నవంబర్ 27వ తేది వరకు నిర్వహించిన రెండవ నేషనల్ సీనియర్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ 2022 ను నిర్వహించిన పోటీలలో స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కలశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. సీనియర్ పురుషుల విభాగం నందు బిటెక్ (సివిల్ ఇంజనీరింగ్) చివరి సంవత్సరం చదువుతున్న బి. మధు సూదన్ రెడ్డి కుస్తీ పోటీలలో 130 కేజీల విభాగం నందు పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు కళాశాల వ్యవస్థాపకులు చొప్పా గంగిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు వెల్లడించారు. ఈ సందర్భంగా చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ 2022-23వ సంవత్సరం జెఎన్టియు అనంతపురం యూనివర్సిటి తరపున ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ టీమ్ ఎంపికను ఎఐటిఎస్, రాజంపేటలో నిర్వహించాలని, అందుకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని కళాశాల ఫిజికల్డైరెక్టర్ బి.నాగమునిని ఆదేశించారు. కాంస్య పతకాన్ని సాధించిన విద్యార్థి మధుసూదన్ రెడ్డిని కళా శాల యాజమాన్యం, అధ్యాపకులు, ఎఒ సుబ్బారెడ్డి అభినందించారు.

విఆర్ఎల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పెనగలూరు మండలంలో విఆర్ఎ సంఘం సమావేశం గురు వారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విఆర్ఎల నూతన మండల కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా, పి మధుబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎం.కోటేశ్వ రరావు, కోశాధికారిగా డి.మల్లేశ్వరయ్య, ఉపాధ్యక్షులుగా వై.జయరాం, ఓ.దుర్గాప్రసాద్ ఐ.నరసింహులు, పి.గిరిజ ఎస్.జ్యోతి, ఎస్.ప్రేమలత, సహాయ కార్యదర్శులుగా కే.నరసయ్య, ఎం.శ్రీను, డి.హరి ప్రసాద్, ఎస్.నరసింహులు, ఎం.లావణ్య, వై.లక్ష్మీదేవి తో పాటు మరో 23 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లా డుతూ ఎన్నికల ముందు తమ ప్రభుత్వం వస్తూనే రూ.18 వేలు కనీసవేతనం ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి పెంచలేదన్నారు. పోరాడి సాధించుకున్న, డి.ఎని రికవరీ చేస్తూ రివర్స్ పాలన చేస్తున్నారని విమర్శించారు. ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, తెలంగాణ లాగా పేస్కేల్ అమలు చేయాలన్నారు. డి.ఎ సిఐటియు పోరాట ఫలితంగా300 సాధిస్తే ముఖ్యమంత్రి రికవరీ చేస్తున్నారని అన్నారు. వేతనంతో కూడిన డి.ఏ ఇవ్వాలని, అటెండర్ నైట్ వాచ్మేన్ల డ్యూటీలు రద్దు చేయాలన్నారు. శ్రమ దోపిడి అరికట్టాలన్నారు. అటెండర్, వాచ్ మెన్, డ్రైవర్ పోస్టులు సీనియారిటి అర్హతను బట్టి ఇవ్వాలన్నారు. విఆర్ఓలుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. భూ సర్వే సందర్భంగా, టిఎ,డిఎ, రవాణా ఖర్చులు చెల్లించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి మాట్లాడుతూ విఆర్ఎలు హక్కుల కోసం పోరాడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు మండల కన్వీనర్, గిరిజన నాయకుడు బొజ్జ శివయ్య, సిఐటియు మండల నాయకులు కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

చొప్పా గంగిరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి- నందలూరు

చొప్పా గంగిరెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి విద్యారం గంలో చేస్తు న్న సేవలను గుర్తించి మలేషియా, సెయి ంట్ మథర్ థెరిసా యూనివర్సిటీ ప్రధా నం చేసిన డాక్ట రేట్ స్వీకరించి కళా శాలకు విచ్చేసిన డాక్టర్ చొప్ప గంగిరెడ్డి ని జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన్ శివ శంకర్ రెడ్డి గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. భూమన్తో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయనను ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మాజీ సిఎం కిరణ్కుమార్రెడ్డి రాక

కలికిరి :సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రేపు కలికిరికి రానున్నారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి క్రిష్ణప్ప తెలిపారు. శుక్రవారం 8 గంటలకు కొండాపూర్ లోని ఆయన ఇంటి వద్ద బయలుదేరి 8.55 గంటలకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుంచి బయలుదేరి 11గంటల15 నిమిషాలకు బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకుని రోడ్డుమార్గం ద్వారా బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుండి చింతామణి, మదనపల్లి మీదుగా మధ్యా హ్నం మూడు గంటలకు కలికిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారని తెలిపారు. ఐదో తారీకు ఉదయం 8 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుండి తిరిగి హైదరాబాద్ లోని తమ ఇంటికి చేరుకుంటారని తెలిపారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - వీరబల్లి

వీరబల్లి : ఎయిడ్స్పై మానవహారంతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్లకార్డ్స్ చేత పట్టుకొని ర్యాలీ గా బయ లుదేరి వీరబల్లి బస్టాండ్ వరకు చేరుకొని మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకొనే వ్యాధి అని పూర్తి నివారణ లేదని నిర్మూలనే మార్గమని అన్నారు. హెచ్ఐవి సోకిన వ్యక్తిపై జాలి, దయ, కరు ణతో చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ప్రోగ్రామ్ ఆఫీసర్ భాస్కర్ ,ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రోగ్రామ్ ఆఫీసర్ రామనారాయణరెడ్డి , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాజంపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ బి.పురుషోత్తమ్,రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్డాక్టర్ బి.రామకష్ణ, ఎన్సిసి కో-ఆర్డినేటర్ సి.విజయ భాస్కర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ యల్. రాజమోహన్ రెడ్డి, సి.నరసింహ రాజు, చైతన్య కుమార్, ఐసిడిఎస్. కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. **కలకడ:** మండల కేంద్రమైన కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి స్థానిక పోలీస్, స్టేషన్ బస్టాండ్ వరకు ఎయిడ్స్ పై అనేక నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట మానవహారం గావించి, ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు.**తంబళ్లపల్లి** : ప్రపంచ ఎయిడ్స్ రోజు సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు , కృషి సిబ్బంది ప్లేకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కషి చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కౌన్సిలర్ చంద్ర మోహన్, లెఫ్టినెంట్ బాలాజీ, కషి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు , జగదీష్, సావిత్రి, కళావతి, శ్రీదేవి నాగరాణి, ప్యారి, వసంత పాల్గొన్నారు. **నిమ్మనపల్లె:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి రెవెన్యూ కార్యాలయం, పెట్రోల్ బంక్, పోలీస్ స్టేషన్, వెంకోజీగారి పల్లె మీదుగా నిమ్మనపల్లి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండు కూడలి వద్ద మాన వహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇందుశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ప్రిన్సిపాల్ గోపతి బాలకష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థినీలు ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** ప్రాథమిక కేంద్రంలోని శివపార్వతి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులచే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సూపర్వైజర్లు పి.మహేష్, శివ, గౌరీ కుమారి, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.**పీలేరు:** హెచ్ ఐవి విస్తరించకుండా నివారణ ఒక్కటే మార్గమని, దీన్ని అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ కుమార్, రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కార్తీక్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కోర్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది హసీనా, రాజమ్మ, సిహెచ్ఓ జయలక్ష్మి, హెచ్ఈ ఉషారాణి, విజయలక్ష్మి, ఐసిటిసి రవి, మోహన్, పవన్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, ఎంఎల్హెచ్పి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరుపున అక్కడి ఉన్నత పాఠశాల విద్యార్థులతో వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్నాయక్,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, వైద్య సిబ్బందితోకలసి మానవాహారం నిర్వహించారు.

నకిలీకి కేరాఫ్.. ఇండస్ట్రియల్ పార్క్..!

- అక్రమాలకు అడ్డా.. అనుమతిలేని పరిశ్రమలు, గోడౌన్లు అనేకం - పట్టని అధికారులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎపిఐఐసి కాలనీ సూచిక బోర్డు

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్ (ఎస్టేట్) నకిలీలకు కేరాఫ్గా నిలుస్తోంది. కొత్తపల్లి రింగ్ రోడ్డు, మైదుకూరు రోడ్డు సమీపాన ఉన్న ఈ ఇండస్ట్రియల్ పార్కులో అనేక రకాల పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలున్నాయి. పరిశ్రమల్లో కొందరు యజమానులు లైసెన్స్ పొందిన పేరుపైన ఉత్పత్తులు తయారు చేస్తుంటే.. మరికొందరు వారికి అనుమతులు లేని ఉత్పత్తులను తయారు చేస్తూ బయట ప్రాంతాలకు తరలిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. రైతుల పంట పొలాలకు సంబంధించిన పివిసి పైపులు ఇళ్లపై కప్పులకు రేకులు, రైతులకు నీటిపారుదలకు ఉపయోగించే ట్యూబులు, పివిసి డోర్లు, రైస్ మిల్లులు, దాల్ మిల్లులు, చీరలకు రంగులు అద్దే పరిశ్రమలు వంటివి ఉన్నాయి. అయితే ఈ పరిశ్రమల యజమానులు అనుమతులు ఉన్న ఉత్పత్తులను తయారు చేస్తూ, అనుమతులు లేని వాటిని కూడా నాణ్యత లేకుండా, నాసిరకం ఉత్పత్తులు తయారు చేసి బయటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనిపై దాడులు నిర్వహించి చర్యలు చేపట్టాల్సిన అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమార్కుల అడ్డాగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ తయారైందనే ఆరోపణలున్నాయి. కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం అతి దగ్గరలో ఉన్న పంచాయతీ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. గోపవరం గ్రామానికి చెందిన ఒక పాడి రైతు షెడ్డు నిర్మాణానికి సంబంధించిన రేకుల ఇండస్ట్రియల్ పార్కులోని ఒక పరిశ్రమంలో తీసుకెళ్లి రేకులతో షెడ్డు వేయగా ఆ షెడ్డు వర్షానికి వెలుస్తోంది. దీనిపై ఆ రైతు పరి శ్రమ యజమానిని నిలదీయగా ఆయన నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని తెలుస్తోంది. మరో రైతు తన పొలంలో పివిసి పైపులు ఏర్పాటు చేసేందుకు ఇండస్ట్రియల్ ఎస్టేట్లోని ఓ పైపుల ఫ్యాక్టరీ దగ్గరికి వెళ్లగా, ఏ కంపెనీ పేరుతో కావాలన్నా ఆ కంపెనీ పైపులు తయారు చేస్తామని యజమాని చెప్పడంతో రైతు నివ్వెరపోయాడు. పలు రకాల కంపెనీలకు చెందిన ముద్ర లను పరిశ్రమ యజమానులు తయారు చేయించుకుని ఆ కంపెనీ ముద్ర లతో నాసిరకం పైపులను తయారు చేయిస్తున్నారని ఆరోపణ లున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇండస్ట్రియల్ పార్కుపై దృష్టి పెట్టాలని పలు వురు కోరుతున్నారు. నాణ్యత లేని ఉత్పత్తులు, నకిలీ ఉత్పత్తులను తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి 'ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి' నిర్వహించనున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి వి.ఎస్. అమీర్బాబు, రాష్ట్ర నాయకులు ఎస్. గోవర్ధన్రెడ్డి, బి. హరిప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇదేం కర్మ కార్యక్రమంలో అనుసరించాల్సిన అంశాలను గూర్చి వివరించారు. కలుసుకునే ప్రతి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా పలకరించాలని సూచించారు. ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ అసమర్థతను తెలియజేయాలని చెప్పారు. వారి సమస్యలు మనకు చెప్పుకునేలా భరోసా కల్పించాలని పేర్కొన్నారు. వారి చేత 9261292612 నంబర్కు మిస్సిడ్ కాల్ ఇప్పించి మన పోరాటంలో భాగస్వామ్యులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండ రెడ్డి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస హరికృష్ణ, తెలుగు రైతు నాయకుడు లక్ష్మిరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, పార్లమెంటు అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, రాష్ట్ర నాయకులు యాటగిరి రాంప్రసాద్, నబీకోట్ శ్రీనివాసులు, మాసాకోదండ రామ్, జియావుద్దీన్, మాసాపేట శివ కొమ్మలపాటి సుబ్బరాయుడు, సానపరెడ్డి రవిశంకర్ రెడ్డి, జనార్ధన్, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, వార్డు ఇన్చార్జులు జనార్ధన్ రెడ్డి, సుధాకర్ యాదవ్, వరప్రసాద్, కొమ్మలపాటి సురేష్, అనిల్ కుమార్, ఐటిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

ప్రతి కార్యకర్తకూ అండగా ఉండాలి

ప్రజాశక్తి-చెన్నూరు

ప్రతి కార్యకర్తకూ అండగా ఉండాలని కమలాపురం నియోజకవర్గ టిడిపి నాయకులు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో 'ఇదేం కర్మ రా రాష్ట్రానికి' అనే కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వైసిపి పాలన అంతమందించే వరకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలని, వైసిపి దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్ఛార్జి విజయభాస్కర్రెడ్డి, ఇంద్రారెడ్డి, శివారెడ్డి, గుమ్మ మల్లికార్జునరెడ్డి, ఆవుల పవన్కుమార్రెడ్డి, కె. చెన్నయ్య, లక్ష్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, బుజ్జి అన్న, ముక్తియార్, నరసింహులు యాదవ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

డిగ్రీ బ్యాక్లాగ్ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ రెండు, నాలుగు సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు విద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్. ఈశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశాల కౌన్సెలింగ్ జరుగుతున్న దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం కేవలం బ్యాక్ లాగ్ ఫలితాలు మాత్రమే ఇచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు వైవీయూ వెబ్సైట్ను సందర్శించి ఫలితాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

క్లాప్ డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

క్లాప్ డ్రైవర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి డిమాండ్ చేశారు. గురువారం కార్పొరేషన్ ఆఫీసు వద్ద క్లాప్ డ్రైవర్లు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయం నుంచి క్లాప్స్ మేనేజ్మెంట్లకు ఎటువంటి బకాయిలు లేవని, ఇందుకు సంబంధించి మేనేజర్ని పిలిపించి క్లాప్స్ ఆటో డ్రైవర్ల వేతనాల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. క్లాప్స్ ఆటోకు సంబంధించిన రెడ్డీస్ కంపెనీ రాష్ట్రంలో అనేక చోట్ల రకరకాల సంస్థలు, పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. ఐదు రోజులలో జీతాలు చెల్లించలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డ్రైవర్లు హెచ్చరించారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ప్రభుత్వ తీరు సరికాదు

ప్రజాశక్తి - వేంపల్లె

ఉపాధ్యాయులపై వైసిపి ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం శోచనీయమని ఆమ్ అద్మీ పార్టీ జిల్లా కో- ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపా ధ్యక్షుడు దాదాపీర్ పేర్కొన్నారు. వేంపల్లెలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి ఉపాధ్యాయులతో ఓటమి అవుతుందనే భయం ఇప్పటి నుంచే పుట్టిందన్నారు. ఆ భయంతోనే ఎన్నికల విధులకు ఉపాధ్యాయులను దూరం పెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. సమస్యలు పరిష్కారం కోసం ధర్నాలు చేస్తుంటే వాటిని అడ్డుకొనేందుకు ఉపాధ్యాయులకు పోలీసులు నోటీసులు ఇవ్వడం దారుణమని అన్నారు. వైకాపా ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీలను నేరవేర్చలేని స్థితిలో ఉండడంతో రాబోవు ఎన్నికల్లో పార్టీని ఉపాధ్యాయులు ఓడిస్తారనే భయంతోనే ఎన్నికల విధులకు దూరంగా ఉంచినట్లు స్పష్టంగా తెలుస్తున్నదని వారు విమర్శించారు. విద్య, వైద్య రంగాలను మెరుగు పరచాల్సిన ప్రభుత్వం వాటిని గాలికి వది లేసిందన్నారు. మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్య నిషేధం విధించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఆమ్ అద్మీ పార్టీ కార్యకర్త సలీం, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

9 నుంచి 'ఉక్కు' పాదయాత్ర

జమ్మలమడుగు రూరల్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నుండి మండల పరిధిలోని కన్యతీర్థం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు అఖిలపక్షం నేతలు పేర్కొన్నారు. పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వివేకానంద జూనియర్ కాలేజిలో అఖిలపక్షం నేతలు పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలే వెంకటసుబ్బారెడ్డి, టిడిపి ఇన్ఛార్జి భూపేష్రెడ్డి, సిపిఎం నాయకులు శివ నారాయణ, బిఎస్పి నాయకులు మరి ప్రకాశం మాట్లాడుతూ విభజన చట్టంలోని ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం స్పష్టంగా ఉన్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జవాబు చెప్పా లన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్పై సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారినప్పటికీ పరిశ్రమ నిర్మాణానికి నోచుకోకపోవడం రాష్ట్ర ప్రజల యొక్క దురదృష్టక రమన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ప్రసాద్, ఎఐటియుసి నాయ కులు చాంద్బాషా, లోకేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎమ్మార్పీ ఎస్ నాయకులు నరసింహులు, ఆర్డియుఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, సిపిఐ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల ఆకలి కేకలు పట్టవా..?

ఎర్రగుంట్ల :మండలంలోని ఆర్టిపిపిలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న ఆందో ళనలను, వారి ఆకలి కేకల ను ప్రభుత్వం పట్టిం చుకోదా అని జెఎసి నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు జెఎసి ఆధ్వర్యంలో పది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా గురువారం జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కాలనీ గేటు దగ్గర నుండి ప్రాజెక్ట్ మెయిన్ గేట్ వరకు ప్లకార్డు పట్టుకొని, నినాదాలతో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పర్మినెంట్ అంటుంచితే ఇప్పటి వరకు కనీసం అర్ధ రూపాయి జీతం కూడా పెంచలేదని ప్రభుత్వం, యాజమాన్యంపై ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఇచ్చిన హామీని నెరవేరుస్తారనే నమ్మకంతో తమ కుటుంబాలు ఓట్లే కాకుండా తమ బంధువుల ఓట్లు కూడా వేయించామని తెలిపారు.

నాడ-నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపిపి శ్రీదేవిరవికుమార్

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రమైన కలకడ కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను గురువారం ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పరిశీలించారు. స్థానిక పాఠశాలలో 41.85 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులతో నాడు-నేడు పనుల కింద మంజూరు కావడంతో ఈ నిధులతో నాలుగు అదనపు గదుల నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ అనిత తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న పనుల తీరును ఎంపిపి స్వయంగా పరిశీ లించి పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీలు నిర్వహించి, విద్యార్థులతో కలిసి కూర్చుని సహ పంక్తి భోజనం చేశారు. పాఠశాలలో నాణ్యమైన విద్యుత్తో పాటు, మెనూ ప్రకా రం భోజనాలు పెడుతున్న తీరును స్వయంగా పరిశీలించి తన సంతప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి పాఠశాలల అభివద్ధికి ఎంతో కషి చేసి ఆంగ్ల మధ్యముతో పాటు, విద్యా దీవెన, వసతి గహాలు, మెరుగుప రచడం నాడు-నేడు కింద ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలను రూపు దిద్దడం వంటివి చేస్తూ ప్రజలకు ఎనలేని సేవ చేస్తున్నారని అన్నారు. పాఠశాల ప్రహరీగోడ మరింత పెంచడానికి అధికారులతో మాట్లాడి తన వంతు కృషి చేసి చేస్తానని ఉపాధ్యాయులకు హామీ నిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని సత్కరించి మొమెంటో అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న గిరి వర్ధన్ రాష్ట్రస్థాయి క్రికెట్కు ఎంపిక కావడంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాదేవి హర్షం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ క్రికెట్ గేమ్ ఎంపికలు కడప డీఎస్ఏ స్టేడియంలో జరిగినట్లు ఆ క్రీడా ఎంపికలలో ప్రతిభ కనబరిచి గిరి వర్ధన్ అనే విద్యార్థి అండర్ -17 విభాగంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు మాధవ రాజు సూచించారు. వీరి ఎంపిక పట్ల ఉపాధ్యాయ బందం అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు హర్షం ప్రకటించారు.

హమాలీల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఐఎంఎల్ డిపో వద్ద హమాలీలు ఎగుమతి కూలీ రేటు పెంచాలని హమాలీ యూనిన్ ఆధ్వర్యంలో గురువారం మహలీలు అర్ధనగ్న ప్రదర్శిన నిర్వహించారు. కూలీ రేట్లు పెంచాలని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పి.వెంకటసుబ్బయ్య, డిపో ప్రధాన కార్యదర్శి ఆర్.సుబ్బరాయుడు, కోశాధికారి ఎల్.మనోహర్రెడ్డి, ఉపాధ్యక్షులు కె.రఘురామయ్య, కార్యదర్శి రెడ్డి ప్రసాద్, కమిటీ సభ్యులు ఎన్.సుబ్బారెడ్డి, ఎ.నరేష్, పి.ఒ.కొండారెడ్డి, ఆర్.భరత్కుమార్రెడ్డి, యు.వేణుగోపాల్రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్టిసి బస్సు నిలుపుదల కోసం విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మండల పరిధిలోని గుమ్మసముద్రంగ్రామంలో ఆర్టిసి బస్సులు నిలపలేదని గురువారం పాఠశాల. కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు బస్సులు ఆపకుండా వెళ్లిపోతుండడంతో పాఠశాలలకు, కళాశాలలకు సకాలంలో చేరు కోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులతోపాటు స్థానిక నాయ కులు రాజారెడ్డి విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఏ ఒక్క బస్సు నిలపకపోవడం, స్పెషల్ బస్సు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టిసి డిఎం వెంకట్ రమణారెడ్డి పరిస్థితి వివరించగా నాలుగుబస్సులు స్క్రాప్కి వెళ్ళినందు వల్ల ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని అన్నారు. రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు వచ్చి సర్ది చెప్పడంతో గ్రామస్తులు శాంతించి ధర్నా విరమించారు.

ధర్నా చేస్తున్న విద్యార్థులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - నిమ్మనపల్లి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. ఆ మేరకు వివరాలు రెడ్డివారిపల్లె పంచాయతీ పిట్టావాండ్లపల్లికి చెందిన వెంకటరమణ (45) బండ కార్మికునిగా జీవిస్తున్నాడు. సొంత పనుల నిమిత్తం గురువారం పిట్టావాండ్లపల్లె నుంచి మదనపల్లెకు ద్విచక్ర వాహనంలో వెళుతూ మార్గమధ్యలో అదుపుతప్పి బోల్తాపడ్డాడు. ప్రమాదంలో వెంకటరమణ తీవ్రంగా గాయపడటంతో స్థానికులు గమనించి 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రూ.7 లక్షలు విలువైన బంగారం చోరీ

ప్రజాశక్తి -గుర్రంకొండ

రూ.7 లక్షల విలువైన బంగారు చోరి అయిన సంఘటన మండల కేంద్రంలోని దౌలత్ఖాన్పల్లిలో గురువారం జరిగింది. బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలావున్నాయి. గ్రామానికి చెందిన కుని భాస్కరా భార్య ఈశ్వరమ్మ ఉదయం ఇంటి నుంచి పొలంలో పనులు కోసం వెళ్లిదని, మధ్యా హ్నం మూడు గంటల సమయంలో ఇంటికొచ్చి చూడగా తలుపు గడియ పగల గొట్టి కనిపించిందన్నారు. బీరువాలోని జత గాజులు, బొట్టు గొలుసు, కమ్మలు, జుంకీలు,గొలుసులు, రెండు పేరళ్ల చైను చోరికి గురైనట్లు పేర్కొన్నారు. విలువ రూ.7 లక్షల వరకు ఉంటుందని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.